నా వొంకే ఉన్నట్టుంది !" "ఆ సూపెందులో పెట్టి సూస్తున్నా డంటావు—నా వంకా సూస్తువున్నట్టే ఉందిరా ! అద్దమెట్టి కాదు గదా ?"—" అద్దం లేదు గిద్దంలేదు నిన్నూ నన్నూ ఓలైనులో నిలబడమంటున్నారే ! లెగు ! లెగు ! దాక్కుని మటి మనం కక్కుర్తిపడి ప్రయోజనం లేదు. లెగు ! లెగు ! నాతో ఓ వరసలో నిలబడు ! ముత్తీ ! లెగు ! లెగు ! పంచుతున్నారు తోట !"

ముత్తి "నే లెగలేను. లెగలేను, నీకూ నాకూ పంపక మేంట్రా ? నే లెగలేను ? నిన్ను లెగనివ్వను.

ఈ పొద్దీతోటలోంచి లెగనివ్వను !" ఈ రైను కర్తంగా నద్ది లొంచుకు ఆలాగే ఉండిపోయినారు తోటడూ ముత్యా లమ్మానూ !

వాళ్ళ పాదాల క్రింద నుంచి జలజలా వొరుసుకుంటూ వెళ్ళిపోయింది. ఇనపగొలుసు, వాళ్ళ నెఱపిన తల వెంట్రుకల చిక్కుగుండా కరణం చూపు మిఱుమిట్లు గొంది.

ఒక్కడూ లైన్నిబ్బరం వూహించిన వాదేలేదు ఆ సమ యాన్ని. అందఱూ మది తోటణ్ణీ మురిముత్యాలమ్మనూ కొలిచినవాళ్ళే.

.... .... .... .... ....

## గార్హస్థ్య సుకాంతి

నలుగురాడవా శ్శెక్కడ కూర్చుంటే అక్కడే అదో ఇల్లను కోండి. అందులోనూ వాళ్ళతోపాటు పదిమంది పిల్లలూ చంటే

వెంటీ సహోవుంటే అదంతా పెద్ద సంసారం అని వెంటనే యను కొని తీరాలిసిందే! పెనిమి టెక్కడ కూర్చున్నా తగువులేని వ్యాపారం. ఈ తగువు లేకపోవడం మటీ కనిపిస్తుంది ప్రయాణా లప్పుడు. సాధారణంగా "బోగీ" ల్లోను "బ్రూహామ్మ" ల్లోను ఎక్కడా మగడూ పెళ్ళాం పక్కపక్కల్ని కాళ్ళూవేళ్ళూ మెత్తి లదేటట్టు కూర్చుని ప్రకాశించినవార్ని చూడలేదు. అందులోనూ హిందువుల్లో ఆ సాంప్రదాయం మందువత్ కించిత్. మహమ్మ దీయుల్లో అసలే కానరాదు. విన్నారా? ఇదంతా ఎందుకు చెబుతూవున్నామూ అంటే. ఈ కథ చదివే పాఠకులముందు ఒక వింత ప్రదర్శింపబడేందుకు.

"మీ రక్కడ అంతదూరాన్ని కాకపోతే ఇలా వచ్చి యిక్కడ కూర్చోకూడదటండీ? ఇక్కడా వుంది బోలెడుచోటు" అంది ఇల్లాలు. ఆమె పేరు కుంజవిహారిణి. స్త్రీలల్లో స్త్రీలే అను కుంటారు. "ఆడదంటే ఆలాంటి అందంగలిగి ఉండాలి" అని ఆమెనుచూచి, ఇఖ పురుషులమాట చెప్పేదేమిటి? వయస్సు ముప్పైఅయిదు ఉన్నా మనమో ఐదు ఆమె చూపుల్లో చూపు కలుపుతూ తగ్గించుకో వచ్చు. లేని అందం ఒకడుంది అన్నా రాదుకదా! ఉన్నందం ఒకడు లేదన్నా పోదుకదా!

కుంజవిహారిణి పొడగరి. సన్నచీర గీతల్లో తానూ ఒక గీతలా కలిసియున్నట్టుండిపోయింది. గొంతెత్తి పైమాట అనే దాకా ఆ తట్టు వో స్త్రీ—చక్కని చుక్క కూర్చుని ఉన్నదని గోచరించనే లేదు ప్రయాణీకుల్లో వొక్కరికీని—ఎవడో ఒక్కడు మాత్రం అన్నాడు—"రైలుకన్న యీ డీసెల్ ప్రయా ణంలో సుఖమున్నదండీ. రైలు పైకీ క్రిందకూ కుదింపు

ఇదుందా ఇది అలా యిలా ఉయ్యాలాలా ఊపుతుంది." అంటూ హస్తాభినయం పట్టారు, ఆమెను చూస్తూ అనుకుంటాను—ఆమే పూగింది, అతడూ పూగాడు, మఱికొందఋా పూగారు—ఆ అభినయమహాత్మ్య మేమిటో ?

పెనిమిటి దూరాన్నుంచే అంటాడు "ఇక్కడ కిటికీవద్ద కూర్చుంటే పడియల్లోని కలవలమీద ప్రకాశించే సూర్యకాంతి వింతగా కనిపిస్తుంది. అందుకని ఇక్కడ కూర్చున్నాను" అని. నిజంగా ఆవలి దృశ్యం అలాంటిదే—ద్వారపూడి ఆ చాయల శరత్కాలంలో, మఱ్ఱగట్టి పూయించినట్టు పూసి ఉంటాయి కలవలు ఉదయం 7, 8 గంటలకల్లా !

ఇలా అన్నాడు పెనిమిటి అలా కేకేసింది కుంజ—"కుట్టి వెధవ ఏడండీ ? కనిపించడంలేదు. మీ దగ్గఱకు గానీ రాలేదు గదా ?" అంటూనే అలా కేకేస్తూనే నలుదెసలా పరకాయించింది. ఏడేళ్ళకొడుకు "డ్రైవరు ఒన్లీ" అని వ్రాసివున్న తలుపు గుబ్బట్టుకు తిప్పుతూవున్నాడు. అయిదేళ్ళకొడుకు అక్కణ్ణె ఆవలి బల్లమీద కూర్చున్న ఒక మహామ్మదీయుని గడ్డంమీది పొడుగు వెంట్రుకలు లాగుతూ అతగాడి నెత్తిమీది టోపీతీసికొని తన నెత్తిమీద పెట్టుకుంటూవున్నాడు. పదేళ్ళకూతురు వేఱే మఱో కిటికీలోంచి బాగావంగి బద్దీలంకకంటూవుంది.—ఇంకా ఇంకా ముగ్గురు. ఆవిడ పిల్లలో పక్కావిడ పిల్లలో "బొబ్బకావా" లని ఒకపిల్ల, "అమ్మా ! నాకు అలాంటిజోడు కావా" లని ఒక పిల్ల, ఇలా ఆ కానుకానంతా పిల్లలమయంగా తల్లులమయంగా వుండింది, వాళ్ళవాళ్ళ విశ్వరూపం విజృంభించినట్లు.

కుంజ—మళ్ళీ అఱిచింది ? కుట్టికుంక కనబడ్డం లేదండీ ఏమయినాడో ?" అంటూనే బల్లలక్రిందకు వంగిచూచింది.

కుట్టుకుంక—వాడికి రెండోయేడు వెళ్ళి మూడోయేడు—వాడు అప్పటికప్పుడే తండ్రి దాకా పాక్కుంటూపోయి, తండ్రి తొడెక్కి కూర్చున్నాడు.

తండ్రి "ఇడుగోనే! ఇక్కడేవున్నాడే నా దగ్గఱ" అన్నాడు. కుంజుకు కళ్ళ నీళ్ళ పర్యంతం వచ్చింది కామోసు బల్లక్రిందకూడా కుర్రాడు కాపడకపోతే—కళ్ళ నీళ్లు తుడుచు కుంటూ నవ్వుతూ "ఇలా ఇవ్వండి వాణ్ణి. ఒక్కమాటిలా ఇవ్వండి" అంది. ఇక్కడ వీడి పూలుచూచి ఆనందిస్తూవుంటే అక్కడికి ఇమ్మంటావెందుకు?" అంటూ కుంజువంక పౌలాల వంక చూస్తూయున్నాడు, ఆమె పెనిమిటి. పడియల్లోని నీటిమీది నుంచి పైకి ప్రతిబింబించే ఎండ కాంతి లేలేతగా కుంజ ముఖ మ్మీదగా సరంబీకి తగిలి సమస్తానికీ వింతకాంతి నిచ్చింది ఓ కాస్సేపు.

ఆ కాస్సేపటిలోను సాహేబయ్య అంటాడు. "పెళ్ళాం కళ్ళల్లోని కాంతికన్న పడియలమీది కాంతి గొప్పదనుకుంటున్నాడు ఆ అయ్య" "ఎల్లకాలం సుఖంగా వరిధిల్లుతల్లీ! ఈ పిల్లోడు మన పిల్లోడేనా?" అంటూ తనగడ్డం లాగుతూయున్న లడ్కాను తాను తప్పించుకుంటూ వొప్పించేరు.

ప్లాట్‌ఫారమ్‌మీద బూబీకళ్లు! "సామర్లకోట! ఆవ్‌జీ! తుమ్ ఆవ్‌జీ!" అంటూ బురకాలోంచి పిలుపు. సాహేబు "తల్లీ! సలామ్!" అంటూ కుంజ వంక చూస్తూ బండీ దిగిపోయాడు.

గాడీ దిగుతూ కుంజను కుంజ—పెనిమిటి అడిగేడు "ఆ సాహేబు ఎవడో తెలుసునా?" అవి. 'కుంజ—" ఆ బూబీ పెనిమిటి కాదూ?" పైనిమిటి "అదే నేచెప్పబోయాదీవి—

ఆమె కళ్లచూశావు ! బురకావలల్లోంచి ఎలా మెఱిసిపోయాయో!" తుంజ—తనలో, "నాకళ్ళ కాంతినలా మెచ్చుకున్న వాడెవడైనా ఉన్నాడా యీ లోకంలో ?—" మెడ నరాలు కనబడేలా బిట్టు విట్టూర్చింది.

.... .... .... .... ....

## అది ఏమంత అపాయం?

"ఎగిరిపోయిన రేకు ఏకాడ పడ్డాదో ?
తొలగిపోయిన పయట ఏడాడ నున్నాదో ?"
తెలిసికోలేవంత బలిసిపోయెను గాలి ;
కలిసిపోయెను మబ్బు; కురిసికొట్టెను వాన ;

రాత్రి ఎనిమిది గంటలకు ప్రారంభించి, పదీ పదిన్నర దాకా ధారాపాతం ! హోరుగాలి ! మాఱునోరు వినబడదు, వేఱు తీరు కనబడదు—చీకటి కాబట్టి సరిపోయింది కాని, లేకుంటే ఎన్ని ఇండ్లు ; ఎంతమంది మనుష్యులు దిగంబరంగా కనబడిపోయి యుండేవారో ? ఎగిరిన రేకు "ఫాదిరి" గుడిదే అయినప్పుడు, తొలగిన పయట అంతఃపురపు స్త్రీదే అయినప్పుడు మఱి సర్వసామాన్యపు గుడిసెకప్పుల మాటా, ఉర్విమీద పట్టు లేని పేదవారల మాటా, ఏమని చెప్పేది ?

ఎప్పుడైతే పెద్ద వర్షం కురుస్తుందో, ఆ పట్నపు రస్తాలన్నీ నీళ్ళ మయమైపోయి చిన్నచిన్న ద్వీపాల్లాగు కంకర గుట్టలుపైకి తొంగిచూస్తూ ఉంటాయి. ఆ కంకరగుట్టలనలు రస్తా బాగు నిమిత్తం, రహదారీని మెఱుకచేసే నిమిత్తం, పొయ్యబడినవే కాని, కలకాలంనుంచి కదపనివీ; మెదపనివీని ;